సెల్యూట్ ఇండియన్ ఆర్మీ నినాదంతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండల కేంద్రం బియస్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం అహర్నిశలు పోరాడుతూ విజయవంతంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యానికి సంఘీభావంతో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్ రాంబాబు, కార్యదర్శి తాతాజీ పట్టణ పురవీధుల్లో హాకీ క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మేరా భారత్ మహాన్, జై భారత్, జై జై భారత్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆపరేషన్ సింధూర్ చేపట్టిన మన సైన్యం విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఈ ర్యాలీలో భారత సైనికులకు బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కొల్నాటి నానాజీ, రామచంద్రరావు, ప్రశాంత్, శివాజీ, వెంకటరమణ, సంఘీభావం తెలిపారు.

విద్యాశాఖ వెబ్‌సైట్‌లో "పది" ఫలితాల షార్ట్ మెమోలు

జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈ ఏడాది జరిగిన ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల ఫలితాలు షార్ట్ మెమోలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి జి.అప్పారావునాయుడు తెలిపారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగిన పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 23న విడుదల చేసిన విషయం తెలిసిందే అని అన్నారు. అయితే వాటి షార్ట్ మెమోలు (సబ్జెక్టుల వారీగా మార్కుల మెమోరాండం) ఈ నెల 9 నుండి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల లాగిన్ ఆధారాలను ఉపయోగించి "సబ్జెక్టుల వారీగా మెమోరాండం"ని డౌన్లోడ్ చేసుకుని, సంతకం చేసిన కాపీలను వారి సంబంధిత పాఠశాలల విద్యార్థులకు అందజేయవలనని, మెమోలలో ప్రధానోపాధ్యాయుడు లేదా తల్లిదండ్రులు గుర్తించిన ఏవైనా సవరణలను ఒరిజినల్ పాస్ సర్టిఫికెట్లలో సవరణలు చేయడానికి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్, దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఏవైనా సవరణలు ఉంటే అవసరమైన పత్రాలను అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచిస్తూ, సవరణలకు అడ్మిషన్ రిజిస్టర్‌కు సరిగ్గా జతచేయబడిన పాఠశాల రికార్డుల రుజువు ప్రధానోపాధ్యాయుడు ధృవీకరించిన షార్ట్ మెమో (సబ్జెక్ట్ వారీగా మార్కుల మెమోరాండం) కాపీ అందజేయాలని తెలిపారు. అందరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పైన తెలిపిన ఆధారాల పత్రాలతో ఈనెల 25 లోపు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ వారికి పంపించాలని సూచించారు.

రాబోయే ఐదేళ్లలో చేయాల్సిన అభివృద్ధిపై సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట మండలంలో రాబోయే ఐదేళ్లలో చేయవలసిన అభివృద్ధి పనులపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డాక్టర్ సత్య దేవి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్య, తాగునీరు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్ జయప్రకాష్, ఎంపీడీవో జయప్రకాశరావు, పలు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు చేసే విధంగా రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలో తిమ్మాపురం పంచాయతీ పరిధి అయిన గోకులపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగు చేసే విధానాన్ని వివరించారు. దీనివల్ల పర్యావరణం పరిరక్షణ జరుగుతుందని అన్నారు. అనంతరం కొందరు రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఉప సర్పంచ్ బాబురావు, వైసీపీ నాయకులు ఎన్.శ్రీను, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల ఫిర్యాదులపై మండల కమిటీ సమావేశం

విశాలాంధ్ర - యస్.రాయవరం: గ్రామాల్లోని భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మనోరమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదారులతో ఇరువర్గాల వారు మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు .పలువురు పలు సూచనలు చేసి ఎటువంటి గొడవ లేకుండా సామరస్యంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జె.రమేష్ బాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తైపురంలో ప్రభుత్వ భూమి కబ్జా....

ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళన.....

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో తైపురం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా వెలుగులోకి వచ్చింది. లక్షల రూపాయల విలువైన భూమి ఆక్రమణను అడ్డుకొనే నాధుడే కరువు అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజం గ్రామానికి చెందిన నందిగుళ్ల సాంబయ్యకు గతంలో రెండు ఎకరాల 70 సెంట్లు డిఫారం పట్ట మంజూరు అయ్యిందని అయితే దానిని అదే గ్రామానికి చెందిన కొల్లు రాజు అనే వ్యక్తికి మొదటి అమ్మకం తెపురం గ్రామానికి చెందిన చెందిన అల్లం అప్పారావు, రెండవ అమ్మకం గాజువాక దరి మిందికి చెందిన సూర్య నారాయణ అనే వ్యక్తికి అమ్మడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. సూర్యనారాయణ గత 23 సంవత్సరాల సాగులో ఉన్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొంత భూమిని జగనన్న కాలనీకి ప్రభుత్వ హెల్త్ సెంటర్‌కు కేటాయించి నిర్మాణాలు చేపట్టారని ప్రభుత్వ హెల్త్ సెంటర్‌కు ఆనుకొని త్రాగు నీటి బోరు 100 లీటర్ల వాటర్ ట్యాంక్ కూడా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రాగునీటి బోరుతోపాటు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం

విశాలాంధ్ర - గొలుగొండ: రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతులకు వ్యవసాయం పెట్టుబడి సహాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని డి.ఉమాదేవి తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిలో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కలిపి మొత్తం విడతల్లో 20 వేల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అన్నదాత సుఖీభవ పథకానికి మొదటిసారిగా నమోదు చేయించుకునేందుకు ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఆర్‌ఓఎఫ్ రైతుల పేర్లు నమోదు ప్రక్రియ జరుగుతుందని అలాగే నాన్ వెబ్ లాండ్ మరియు వ్యూ టేషన్ ప్రాసెస్ నమోదు ప్రక్రియ కోసం తర్వాత తెలియజేస్తామని అన్నారు. కావున రైతులందరూ తమ యొక్క భూ సంబంధిత పత్రాలతో రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారిని కే సుధారాణి తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం నోటీసు

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ గోవిందరాజు నాగేశ్వరరావు, అర్రెపు నాగ త్రినాథ ఈశ్వర గుప్తాలపై అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్‌కి వార్డు కౌన్సిలర్లు నోటీసు ఇచ్చారు. ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బల పరీక్ష నిర్వహించాలని నోటీసులో పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమైన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉండడంతో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణకు నిర్దేశిత ప్రొఫార్మాలో పూరించిన ఫారాన్ని అందజేశారు. నోటీసుపై 17 మంది వార్డు కౌన్సిలర్ల సంతకాలు ఉన్నాయి. యలమంచిలి మున్సిపాలిటీలో మొత్తం 25 మంది వార్డు కౌన్సిలర్లు ఉండగా 23 మంది వైసీపీ వార్డు సభ్యులు, టీడీపీకి ఒకరు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వార్డు కౌన్సిలర్లను ప్రలోభపెట్టిన కూటమి నాయకులు ఇటీవల కొద్దిరోజుల క్రితం మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారిపై వైసీపీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయేలా చేసిన సంగతి తెల్సిందే. తాజాగా వైసీపీ తరఫున కొనసాగుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్లపై వార్డు కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ నోటీసు ఇవ్వడం చర్చనీయాశంగా మారింది. ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

దివ్యాంగులకు ఉచిత మెగా డీఎస్సీ క్రాష్ కోర్స్ శిక్షణ

సహాయ సంచాలకులు బి.ఆశయ్య

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లాలో డీఎస్సీకి అర్హులైన దివ్యాంగ అభ్యర్థుల కోసం ఉచిత మెగా డీఎస్సీ క్రాష్ కోర్సు శిక్షణను విజయవాడలో నిర్వహించనున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా దృష్టిలోపం, వినికిడి లోపం, ఆర్థోపెడిక్ మొదలగు దివ్యాంగులైన, ఎస్జిటి టీచర్ పోస్టులకు అర్హతగల దివ్యాంగ అభ్యర్థుల కోసం విజయవాడలో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. 40 శాతం వికలాంగత్వం ఉన్నవారు అర్హులని, ఈ నెల 11వ తేదీలోగా mdfc.apefss.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అయన సూచించారు. టెట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు ప్రత్యేక బోధనా పద్ధతుల్లో శిక్షణా, స్టడీ మెటీరియల్ పంపిణీ, ఉచిత వసతి, భోజనం సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో డీఎస్సీకి అర్హత కలిగిన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని ప్రకటనలో కోరారు.

నిబంధనలకు లోబడే క్వారీ నిర్వహణ ఉండాలి: తహశీల్దార్

విశాలాంధ్ర - రోలుగుంట: చెరువు గర్భంలో అక్రమంగా క్వారీ నుంచి రాయి తరలింపు కోసం ఏర్పాటు చేసుకున్న రహదారి తొలగింపు చర్యలు రోలుగుంట తహశీల్దార్ ఎస్. నాగమ్మ చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో రాజన్నపేట గ్రామానికి చెందిన రైతుల పొలాలకు 57/2 సర్వే నెంబరులో గల చెరువు నుంచి సాగునీరు అందుతుంది. అయితే గతేడాది రాజమండ్రికి చెందిన వ్యక్తి సమీపంలో గల కొండ ప్రాంతంలో క్వారీ నిర్వహణకు అనుమతి పొంది, ఇక్కడ నుంచి రాతిని తరలించడానికి మార్గం లేక పొలాలకు సాగునీరు అందించే పై సర్వే నెంబరులో గల బూపతి చెరువు గర్భంలో రహదారి ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా వాహనాలలో రాయి లోడు చేసుకొని ఇక్కడ నుంచి భారీ బండరాళ్లను రాంబిల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న నేవల్ ప్రత్యామ్నాయ బేస్ నిర్మాణ పనులకు తరలిస్తున్నాడు. దీంతో ఇక్కడ రైతుల తమ భూములకు జరుగుతున్న నష్టానికి గాను నిర్వాహకుడికి పలు దఫాలు అడ్డగించినా ఫలితం లేదు. దీంతో రైతులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు, నర్సీపట్నం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవో రమణ ఈ ప్రాంతాన్ని గత వారం తహశీల్దార్ నాగమ్మతో కలిసి సందర్శించి వాస్తవాలపై విచారణ చేశారు. ఈ మేరకు ఇక్కడ చెరువును ఆక్రమించి ఏర్పాటు చేసిన రహదారిని తొలగించి, క్వారీ నిర్వహణలో నిబంధనలు పాటించాలని నోటీస్‌లు జారీ చేశారు. శుక్రవారం మండల సర్వేయర్ నాయుడు, ఆర్.రా మ్మూర్తి, వీర్వో శ్రీనివాస్‌తో కలసి క్వారీ వద్దకు వెళ్లారు. చెరువు గర్భాన్ని ఆక్రమించి మెటల్ రాతిబుగ్గితో ఏర్పాటు చేసుకున్న రోడ్డును ప్రొక్లెయినర్‌తో తొలగించి మండల సర్వేయర్ నాయుడు, ఆర్ఐ రామ్మూర్తి, వీర్వో శ్రీనివాస్‌తో కలసి క్వారీ వద్దకు వెళ్లారు. చెరువు గర్భాన్ని ఆక్రమించి మెటల్, రాతి బుగ్గితో ఏర్పాటు చేసు కున్న రోడ్డును ప్రొక్లెయినర్‌తో తొలగించి ట్రెంచ్లు ఏర్పాటు చేయి ంచారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నిబంధనలకు లోబడే క్వారీ నిర్వహణ ఉండాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డును తొలగించి, ట్రెంచ్లు వేయించడంపై తహశీల్దార్ చేపట్టిన చర్యలపై చెరువు ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీ ప్రకాష్‌లో ముగిసిన సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో గత 15 రోజులుగా విద్యార్థులకు వివిధ ఆటలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీతం, స్కేటింగ్, కంప్యూటర్ బేసిక్స్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, ఖో-ఖో, వాలీ బాల్, క్రికెట్, కబడ్డీ తదితర అంశాలపై నిష్ణాతులైన కోచ్‌లతో మెలకువలను నేర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంపు నందు విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తి కనబరచడం ఆనందదాయకమని, క్రీడల పట్ల శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తాయని, నిత్యం విద్యార్థులు ఆడే ఆటలు వారి శారీరక దారుఢ్యం పై ప్రభావం చూపుతాయని తెలిపారు. విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో క్రీడల నందు నేర్చుకున్న మెలుకువలు నిరంతరం కొనసాగించాలని రోజూ ఒక గంట సమయాన్ని వ్యాయాయం, క్రీడల కోసం కేటాయించాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు తమ విద్యా సంస్థల నందు విద్యలో ఒక భాగమని, విద్యతో పాటుగా ఆటలకు కూడా తమ విద్యా సంస్థలు ఇస్తున్న ప్రాధాన్యత ద్వారానే తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల నందు అగ్రగాములుగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, విద్యార్థులు, తల్లి దండ్రులు, వివిధ ఆటలకు చెందిన కోచ్‌లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు పాఠశాలలో ఉన్నత విద్యా బోధన: ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర - మునగపాక: సర్కారు పాఠశాలలో ఉన్నత విద్యా ప్రమాణాల లక్ష్యంగా బోధన జరుగుతుందని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ సాధించిన ఆడారి లక్ష్మీ గణేష్ 586 మార్కులతో ప్రథమ స్థానంలో, 579 మార్కులతో బుదిరెడ్డి రేణుక రెండో స్థానంలో, 578 మార్కులతో టెక్కలి భాగ్యలక్ష్మి మూడో స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణను అలవర్చు కోవడం వల్ల జీవితంలో మంచిస్థాయికి ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం,జనసేన పార్టీ యువనాయకులు ఆడారి శ్రీకాంత్, వాడ్రాపల్లి టీడిపి నాయకులు కాండ్రేగుల నూక అప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి పూర్ణచంద్ర రామారావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తానో భూ కబ్జాదారుడనని అనేకమంది భూములు లాక్కొని లబ్ధి పొందుతున్నానంటూ ఇటీవల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్న వారిపై కేసులు వేయడం జరుగుతుందని మండల టీడీపీ నాయకుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు అరుణ నరసింహనాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు నిస్వార్ధంగా రాజకీయాలు చేశానని భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తానని అన్నారు. 11 శివారు గ్రామాల కలయికతో ఉన్న కింతాడ పంచాయతీలో సర్పంచ్‌గా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ప్రతి గ్రామంలో సిమెంటు రహదారులు మంచినీటి సదుపాయాలతో పాటు అనేక మౌలిక వసతులు కల్పించిన ఘనత తనకే దక్కుతుందన్నారు. తన తాత ముత్తాతల నుండి సంక్రమించిన భూములు తప్ప ఎవ్వరి భూములు కబ్జా చేయలేదన్నారు. కేవలం నాలుగు సర్వే నెంబర్లలో సుమారు 20 సెంట్లు భూమి పొరపాటున నమోదయిందని వాటిని నా పాసుపుస్తకం లోంచి తొలగించాల్సిందిగా ఏనాడో తాసిల్దార్ కు లిఖితపూర్వకంగా రాసిచ్చాను అన్నారు. త్వరలో కింతాడ భూములు సర్వే జరుగుతాయని అప్పుడు ఎవరి భూములు ఎవరు కబ్జా చేశారు అన్నది ప్రజలకు తెలుస్తుంది అన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల సైనికుడిలా పని చేస్తున్నానని, అలాంటిది తనను పార్టీ నుండి సస్పెండ్ చేశారని కొందరు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో తనకు ఎప్పుడూ సముచిత గౌరవం ఉంటుందని అన్నారు. తనను తీవ్ర అవమానాలకు గురిచేసిన వ్యక్తులపై పరువు నష్టం దావా వేయడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో గొల్లల పాలెం కింతాడ గ్రామాలకు చెందిన బొట్ట కొనారి, శివ సన్యాసినాయుడు మాట్లాడుతూ రాజకీయంగా కొంతమంది చేసిన తప్పుడు ఆరోపణలకు పంచాయతీలో ఉన్న ప్రజలెవరూ నమ్మలేదని, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో నరసింహనాయుడు సర్పంచ్ కావడం తథ్యం అని వారు స్పష్టం చేశారు. సమావేశంలో లాలం సత్తిబాబు రిటైర్డ్ పాల సంఘం కార్యదర్శి మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

20న సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చీడికాడ: కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసే విధంగా లేబర్ కోడ్స్ తెచ్చిందని ఈ లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనాలు తదితరాలపై మే 20వ తేదీన చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఆర్.దేముదునాయుడు, జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని సీఐటీయూ మండల సమన్వయ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులు, రైతులు, కూలీలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అంగనవాడి ప్రాజెక్టు కార్యదర్శి ఎం.జానకి, మధ్యాహ్న భోజనం పథకం జిల్లా నాయకులు ఎస్.కె.బేబీ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కమల్ కుమారి, ఐకెపి యానిమెట్ల యూనియన్ చిన్నమ్మలు, బి.ఉమా నిర్మల కార్మికులు పాల్గొన్నారు.

పుట్టినరోజున పేదలకు సేవలతో సంతృప్తి

వైస్ సర్పంచ్ యాండ్ర పైడిరాజు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: పుట్టినరోజున పేదలకు సహాయం చేయడం ఆనందంగా ఉందని వైస్ సర్పంచ్ యాండ్ర పైడిరాజు అన్నారు. మండలంలోని నునపర్తి పంచాయతీకి చెందిన వైస్ సర్పంచ్ యాండ్ర పైడిరాజు శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా చోడపల్లి గ్రామంలో బేడ, బుడగ జంగాల కాలనీలో నివాసముంటున్న నాలుగు పేద కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నెలకు సరిపడిన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అలాగే చిత్తూరు జిల్లా నగరిలోని హోమ్ చిల్డ్రన్ అనాథ ఆశ్రమానికి ప్రతి నెల రూ.1000 చొప్పున సహాయాన్ని అందిస్తానని తెలిపారు.

పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ పునః నిర్మాణానికి గాలిభీమవరం గ్రామ సర్పంచ్ గొర్లి రాజేష్ రూ.1,50,000 రూపాయలు విరాళాన్ని అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన రాజేష్‌కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాలిశెట్టి సురేష్ రాజ్, అందిబోయిన కోటిరాజు, రెడ్డి శ్రీను, పిల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - మునగపాక: హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలో మల్లవరం గ్రామంలో నిర్వహించిన ఈ సదస్సులో పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ డాక్టర్ పి.శ్యామసుందర్ పాల ఉత్పత్తిలో మెళకువల గూర్చి వివరించారు. అలాగే ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి 30 పాడి పశువులకు చికిత్సలు నిర్వహించారు. 20 పాడి పశువులకు డి వార్మింగ్ చేశారు. అలాగే మల్లవరం సెంటర్‌లో అధిక పాలు సరఫరా చేస్తున్న రైతులకు సన్మానం చేశారు. ఎంపిక చేసిన పాడి రైతులు అప్పికొండ ఆదిలక్ష్మి, పూసల శేషు, ఇందల లక్ష్మిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సీహెచ్.రాము, హెచ్‌పీఆర్ ఎస్.నర్సి ంగరావు, ఆర్.ఈశ్వర్రావు, ఎ.లక్ష్మి, పి.తాతారావు, ఎ.రాము, ఎ.సన్యాసిరావు, సూరిబాబు పాల్గొన్నారు.

మృతి చెందిన మహిళా కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన మహిళా కానిస్టేబుల్ డి.దుర్గాభవానీ తల్లి చందక రాధకు రూ.4,00 ,000/- మొత్తాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీతోపాటు, దుర్గాభవాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దు

విశాలాంధ్ర - గొలుగొండ: బాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దని అనకాపల్లి జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రతినిధి లోవరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం చిడిగుమ్మల అంగన్వాడి స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సులో లోవరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. బాలికలను ఉన్నత విద్యావంతులుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవ సూపర్వైజర్, హెల్త్ డిపార్ట్మెంట్ సత్యవతి, కే.చిట్టమ్మ, కే.రమణమ్మ సుధా అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - చోడవరం: భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.ఐ అప్పలరాజు అధ్వర్యంలో సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు జరుపుతున్నారు. అన్ని వాహనాలు, లాడ్జి రూంలు తనిఖీలు చేపడుతున్నారు. అనుమానితులు, గుర్తు తెలియని వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే పోలీసులకు ఫోన్ నెం. 9440796090కు సమాచారం అందించాలన్నారు.

నూకాంబిక సన్నిధిలో చిత్ర దర్శకులు రామ్ గోదల

విశాలాంధ్ర - అనకాపల్లి: ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు శ్రీ నూకంబిక అమ్మవారిని చలనచిత్ర దర్శకులు రామ్ గొదల శుక్రవారం దర్శించుకున్నారు. ఆయన తెరకెక్కించిన సుహాస్ హీరోగా, మాళవిక మనోజ్ హీరోయిన్‌గా "ఓ బామ అయ్యో రామ" చిత్రం జూన్ నెలలో విడుదలవుతున్న సందర్భంలో అనకాపల్లి విచ్చేసి ముందుగా అమ్మవారి దర్శించుకొని మొక్కు చెల్లించుకొని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖచిత్రం మూవీ డైరెక్టర్ గంగాధర్, శ్రీ బ్రాహ్మిత్, ఆలయ ధర్మకర్త పొలిమేర ఆనంద్, ఎస్ భానుచందర్ (అఖి), హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో పాడి రైతులకు సిల్వర్ బేసిన్లు పంపిణీ

విశాలాంధ్ర-మునగపాక: పాడి రైతుల అభివృద్ధి ధ్యేయంగా విశాఖ డెయిరీ పనిచేస్తుందని గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ,పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు సుందరపు వెంకట కాసులబాబు పేర్కొన్నారు.మండలంలో వెంకటాపురం గ్రామంలో శుక్రవారం పాల ఉత్పత్తిదారుల సంస్థ మొదటి అంతస్తు భవన ప్రారంభోత్సవ కార్యక్రమం కాసులు బాబు అధ్యక్షతన జరిగింది.ఈ మేరకు గ్రామ సర్పంచ్ తాతాజీ,వెంకట కాసులబాబు,గ్రామ మాజీ సర్పంచ్ సుందరపు వెంకట అప్పారావు తమ చేతుల మీదుగా మొదటి అంతస్తును ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులైన వందమందికి పశువుల దాణాకు ఉపయోగపడే సిల్వర్ బేసిన్లను పంపిణీ చేశారు.రైతుల అభ్యున్నతికి సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుందరపు వెంకట అప్పారావు,కూటమి నాయకులు,డెయిరీ సివిల్ ఇంజనీర్ వెలగా సురేష్,పి.గురుమూర్తి,ఆర్.శ్రీనివాసరావు,సంస్థ అనకాపల్లి జోనల్ మేనేజర్,సంస్థ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - అనకాపల్లి: అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ జవహర్ కమ్యూనిటీ హాల్ గవర్ల అనకాపల్లిలో వేసవి విజ్ఞాన శిబిరంలో మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ క్రాఫ్ట్ డ్రాయింగ్ టీచర్ కొముండూరి జ్యోతిర్మయి పిల్లలకు డ్రాయింగ్ వేయడంలోని మెలకువలను నేర్పించారు. డ్రాయింగ్ చేయడం వలన మనసుకు చాలా లాభాలు కలుగుతాయని, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని, ఒత్తిడిని తగ్గిస్తుందని, సృజనాత్మకతను పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ బి.ఉమామహేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు, ఆళ్ల మహేశ్వరరావు, పెంటకోట వెంకట్రావు, ఆదారి రామలక్ష్మి పాల్గొన్నారు.

ఆపదహర శ్రీనివాసుని కళ్యాణం కమనీయం

విశాలాంధ్ర - చోడవరం: చోడవరంలో వేంచేసియున్న శ్రీ ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీనివాసుని 46వ వార్షిక కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి తిరువీధి ఉత్సవం విఘ్నేశ్వర విశ్వక్సేన పూజలతో ప్రారంభమైన స్వామివారి కళ్యాణం పుణ్య దంపతుల ఆధ్వర్యంలో సామూహికంగా నిర్వహించినట్లు శ్రీవారి ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ వింజమూరి శంకర్ తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీవారి అక్షయపాత్ర అన్న సమారాధన సేవా సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో వార్షిక కళ్యాణం మహోత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నట్లు ఆలయ ఈవో ఎస్‌వివి సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, తాడి పనసారెడ్డి, చావలి నూకరాజు (ఖాదీ పంతులు), అర్చకులు ఆరవెల్లి శేష రామ గోపాలాచార్యులు, గుంటూరు శాంతా రామాచార్యులు, గుంటూరు వాసు, మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ సెల్

విశాలాంధ్ర - అనకాపల్లి: టీడీపీ శ్రేణుల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో 80వ వార్డు టీడీపీ శ్రేణుల సమావేశం నిర్వహణ, గ్రీవెన్స్ సెల్ నిర్వహణ నిర్వహించారు. టీడీపీ శ్రేణులు, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఇటీవల ప్రమాదవుశాత్తు మరణించిన టీడీపీ శ్రేణులు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఆదుకోవాలని వారికి వినతులు అందజేయాగ, నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వారి కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇండ్ల స్థలాలు, పింఛన్లు కోసం వినతులు అందజేయాగ మాజీ మంత్రివర్యులు,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్యాయంగా తొలగొంచిన తమ పింఛనలను మరలా ఇవ్వాలని కోరగా వారు ఎంపీడీవోతో మాట్లాడారు. దివ్యంగుల వారి సమస్యల కోసం వినతి పత్రాన్ని అందజేయగా, సమస్యల పరిస్కారం కోసం హామీ ఇచ్చారు. అంతేకాకుండా వ్యవసాయ బోర్ కనెక్షన్ కోసం,గ్రామాలలో వీధి లైట్లు కోసం విజ్ఞప్తి చేయగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా 2014-2019 మధ్యలో వర్కులు చేసిన టీడీపీ శ్రేణులు తమకు నేటికీ బిల్లులు రాలేదని వారికి తెలియజేయగా నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తాని హామీ ఇచ్చారు. కొంతమంది మహిళలు తమకు 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన టిడ్కో గృహాలను గత వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందని విజ్ఞప్తి చేయగా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్రీ బాబీ, జోగి నాయుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, బొలిశెట్టి శ్రీనివాసరావు, సిద్దిరెడ్డి శ్రీను, మళ్ళ సూరిబాబు, భాను,టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగుచేస్తున్న రైతులందరికి పెట్టుబడి సాయం క్రింద రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు రైతు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు తెలిపారు. ఈ పథకం ముందుగా గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బంది ఆన్లైన్లో ఉన్న రైతుల సమాచారాన్ని తనిఖీ చేసి ఆమోదిస్తారని తెలిపారు. రైతు వారి వివరాలన్నీ కూడా సంబంధిత గ్రామస్థాయి రైతు సేవ కేంద్రం వ్యవసాయ సిబ్బంది మరియు రెవిన్యూ శాఖ వారు తనిఖీ చేసి జాబితాను తయారు చేసిన పిదప అర్హులైన రైతులందరు ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు.

వ్యవసాయం చేస్తున్న చిన్న, సన్న కారు, మధ్యస్థ, పెద్ద రైతులకు అందరికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, ఈ సమాచారం అంతా కూడా గ్రామస్థాయిలో ఉన్న రెవెన్యూ , వ్యవసాయ శాఖ సిబ్బంది తనిఖీ చేసి మే నెల 20వ తేది లోపు అన్నదాత సుఖీభవ ఆన్లైన్ పోర్టల్ లో ధృవీకరణ కొరకు ఆదేశించడం జరిగినదన్నారు. దీని కొరకు తాహసీల్దారులకు, మండల వ్యవసాయ అధికారులకు , రైతు సేవా కేంద్రం సిబ్బందికి లాగిన్‌లు ఇవ్వడం జరిగినదని, కావున రైతులందరూ కూడా గ్రామస్థాయి అధికారులకు సహకరించవలసిందిగా కోరుచున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అందరు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ పథకానికి నిబంధనలు ప్రకారం ఒక రైతు కుటుంబం అనగా భర్త భార్య పిల్లలు ఒక యూనిట్ గా పరిగణించబడతారని, ఒకే కుటుంబానికి చెందిన వారు ఉమ్మడి భూములు కలిగి ఉంటే వారిలో ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉన్న వారి బ్యాంకు ఖాతాకు నిధులు విడుదల కాబడతాయన్నారు. ఒకవేళ ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములకు సమాన శాతం భూమి వాటా ఉంటే కనుక ఎవరైతే ఆ ఇంటికి పెద్దవారి వారి బ్యాంకు ఖాతాకు నిధులు విడుదల కాబడతాయని తెలిపారు. వ్యవసాయ భూమి కలిగి ఉన్న యజమాని లేదా కౌలు రైతు కార్డు (సీసీఆర్సీ) కలిగి ఉన్న వారికి కూడా నిధులు వారి వారి బ్యాంకు ఖాతాలకు విడుదల కాబడతాయన్ని వ్యవసాయ భూమి అనగా వ్యవసాయ/ఉద్యాన/పట్టు పరిశ్రమకు సంబంధించిన పంటలు సాగుచేస్తున్న రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకానికి మరణించిన వారు, రాజ్యసభలో గాని శాసనసభలో గాని జిల్లా పరిషత్ లో గాని మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రస్తుతం కానీ గతంలో కానీ పదవులు చేపట్టి ఉన్న వారు, అలాగే ప్రస్తుతం కానీ గతంలో గాని ఎమ్మెల్యేలు గాను ఎంపిలు గాను పదవులు చేపట్టినవారు, నెలకు పదివేలు లేదా పదివేలు కంటే ఎక్కువ దాటి పెన్షన్ తీసుకుంటున్న వారు, పని చేస్తున్న రిటైరైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు (నాల్గవ తరగతి , క్రింది స్థాయి ఉద్యోగుల కు మినహాయింపు) , గత సంవత్సరం ఆదాయపు పన్ను కట్టిన వారు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టెడ్ అకౌంటెంట్లు, రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్న వారు, తమ భూమిని వ్యవసాయం కాకుండా ఇతర ప్రయోజనాలకు ఉపయోగించిన వారు (అనగా ఇళ్ల స్థలాలకు గాని చేపల పెంపకానికి గాని), కుటుంబ సర్వే లో పేరు లేకుండ ఇక్కడ భూమి కలిగి ఉండి వేరే రాష్ట్రం లో నివాసం ఉంటున్న వారు అనర్హులు అని తెలిపారు.

ఘనంగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ అనుపు

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని నారపాడు పంచాయతీ, అమ్ములపాలెం గ్రామంలో గ్రామ ప్రజలు ఆరాధ్యదై మన శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ అణుపు మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం అమ్మవారికి ధూప,దీప, పనైవజాతో ప్రత్యేక పూజలు కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. పండగ అనుపు మహోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సరివల్లి జగన్నాథ రాజు గారి కుమారులు సరివల్లి సురేష్ వర్మ, సరిపల్లి శ్రీనివసవర్మ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి అమ్మవారి ఘటాలతో, కోలాటాలతో,తీన్మార్ డప్పులతో, భారీ మందు గుండు బాణా సంచల తో పలు సంస్కృత కార్యక్రమాలతో అణుపు మహోత్సవం జరిగింది. రాత్రి 7 గంటల నుండి పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొడ్డి చందరరావు,10 వ వర్డు మెంబర్ గొర్లి రాజేష్,గొర్లీ సతీష్,బాలిరెడ్డి అది బాబు, సూరిసెట్టి రామకృష్ణ,గోర్లీ వర్మ,అల్లం నాగశంకర్, ఆకుల సత్తిబాబు,మరియు వర్మ గారి యూత్ కుర్రవాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు యోగా కీలకం

విశాలాంధ్ర - గొలుగొండ: మానసిక శారీరక రుగ్మతలను దూరం చేసే శక్తి యోగాకు మాత్రమే ఉందని యోగా గురువు దీపక్ బలగ పేర్కొన్నారు. కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు స్మారక ఉద్యానవనంలో యోగా శిక్షణ తరగతులను యోగా గురువు దీపక్ బలగ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆహారపు అలవాట్లు వాతావరణ పరిస్థితులు కారణంగా ప్రతి ఒక్కరూ వివిధ రకాల రుగ్మతలు బాధలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటన్నిటినీ అధిగమించి మానసిక ఒత్తిడిని తగ్గించి మానసిక శారీరక ఆరోగ్యాన్ని ఇచ్చేది యోగ మాత్రమేనని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలని, యోగ సాధన సూర్య నమస్కారాలు దినచర్యగా పాటించాలని అప్పుడే జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండగలుగుతామన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రెండు యోగా శిక్షణ తరగతులలో సూక్ష్మ వ్యాయామాలు, ప్రాథమిక ఆసనాలు, సూర్య నమస్కారాలు,, ప్రాణాయామం, ధ్యానం నేర్పించబడునన్నారు. యోగ అభ్యాసం ప్రణాయామం ధ్యానం సూర్య నమస్కారాల సాధన వల్ల అధిక బరువు, అజీర్తి, స్థూలకాయం, నడుంనొప్పి మలబద్ధకం, కీళ్లనొప్పులు, ఆస్తమా, బిపి, షుగర్, మానసిక ఒత్తిడి, థైరాయిడ్ వంటి బాధల నుండి ఉపశమనం పొందవచ్చునన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను చేకూర్చే యోగా ధ్యానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యమయ జీవితాన్ని పొందాలని ఆయన కోరారు. యోగా శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆయురారోగ్యాలను సమకూర్చుకోవాలని యోగా గురువు దీపక్ విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: ఏపీటీఎఫ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మోడల్ ప్రైమరీ లేదా బేసిక్ ప్రైమరీ పాఠశాల నిర్వహించి . ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలను అనుసంధించాలన్నారు . జీవో నెంబర్ 55 ప్రకారం యూపీ స్కూల్లో 6 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తప్పనిసరిగా ఉండాలనిఅన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సంఖ్య తొ నిమిత్తం లేకుండా హెచ్‌ఎం మరియు పిడి పోస్టులు మంజూరు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులు దాటిన ఎడల రెండవ సెక్షన్ మంజూరు చేయాలనిపెరిగిన జనాభాకనుగునంగా మున్సిపాలిటీ, కార్పొరేషన్ లో నూతన పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే 12 పీఆర్సీ కమిషన్ నియమించాలని, ఐఆర్ ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏ తక్షణమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సిల్ జేసీ రాజు ,గౌరవ అధ్యక్షులు బంకురు జోగినాయుడు, రాష్ట్ర కౌన్సిల్ కర్రి రవి, జిల్లా కార్యదర్శి కే సింహాచలం, జోనల్ కన్వీనర్ సి వి ఎల్ ఎస్ కే శర్మ, మజ్జి రమేష్ ,టి శ్రీనివాసరావు, ఆర్ శ్రీధర్ నాయుడు, బి త్రినాథ్, జీవి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సబ్ జైలును ఆకస్మికంగా సందర్శన..

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ చీపురుపల్లి సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించారు. వీటిలో కొనసాగుతున్న జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను తనిఖీ చేసారు.జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగిం చాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయ సహాయ న్యాయవాదిని అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగది భోజనశాలను, స్టోర్ రూమ్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వివాహ వేడుకలో వైసీపీ నేత డాక్టర్ రాజేష్

విశాలాంధ్ర - సంతకవిటి/రాజాం: సంతకవిటి మండలం మందరాడ గ్రామం వావిలపల్లి శ్రీనివాసరావు సోదరుడు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులు చిఎంరమేష్ చిఎలఎంసౌ మాధురి లను ఆశీర్వదించిన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా.తలే రాజేష్ ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ రూరల్ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు , లావేటి రాజగోపాల్ నాయుడు, జడ్పీటీసీ బండి నరసింహులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు వాకముల్ల చిన్నం నాయుడు, వైస్ ఎంపీపీ నక్క వర్షిణి మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యలకల వాసు నాయుడు,సర్పంచ్లు రాంబాబు, వంజరాపు విజయ్ కుమార్, ఈశ్వరరావు, డా. బి. నరేంద్ర, రాము మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: విశాలాంధ్ర శృంగవరపుకోట రూరల్ డిపోలో ఈరోజు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ సమయంలో ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు మరియు సూచనలను నేరుగా డిపో మేనేజర్తో పంచుకోవచ్చు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన ఆహ్వానించారు. డిఎంని సంప్రదించ కొరకు 7382923679, 9959225619 ఈ నెంబర్లకు ఫోన్ చేయవచ్చు

పాఠశాల ప్రాంగణం ఆక్రమణ

విశాలాంధ్ర - భోగాపురం: స్థానిక పెదహరిజన వీధిలో ఉన్నప్రాథమిక పాఠశాల ప్రాంగణం ఆక్రమణకు గురైందని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. పాఠశాల ఆక్రమణకు గురైన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినా అధికారులు పట్టించుకోలేదని స్థానిక జనసేన నాయకులు మాత నవీన్, బొల్లు త్రినాధ్ ఆధ్వర్యంలో హరిజన కాలనీ యువకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేసారు. గత ఆరు నెలలు నుంచి మండల అధికారులకు అలాగే గ్రీవెన్స్ లో కూడా పిర్యాదు చెయ్యడం జరిగిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఏ అధికారి స్పందించకపోగా మా దగ్గర పాఠశాలకు సంబందించిన ఏ విధమైన డాకుమెంట్స్ లేవు అని చెపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. పాఠశాల పరిసరాలను కాపాడాలని ఆవరణలో ప్రైవేట్ కట్టడాలును నివారించాలని డిమాండ్ చేసారు.ఇప్పటికయినా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని స్కూల్ ప్రదేశాన్ని కాపాడాలని కోరారు.

వైభవంగా శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర

విశాలాంధ్ర - బొబ్బిలి: భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా సత్య సాయిబాబా వారి ముఖ్య సందేశాలైన ప్రేమ ,సేవలను సమాజంలో వ్యాప్తి చేయుటకు పుట్టపర్తి నుండి ప్రత్యేకంగా తయారు చేయబడిన సత్య సాయి ప్రేమ రథం రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా శుక్రవారం బొబ్బిలి పట్టణం చేరింది. ఈ రథాన్ని సత్య సాయి యువత బైక్ ర్యాలీతో ఆహ్వానించారు. స్థానిక సత్య సాయి మందిరాన్ని రంగవల్లికలతో అలంకరించారు .బొబ్బిలి డిఎస్పి భవ్యా రెడ్డి జెండా ఊపి రథాయాత్రను ప్రారంభించారు .రథంపై భక్తులు పూలవర్షాన్ని కురిపించారు. ఎండను సైతం లెక్కచేయకుండా బాల వికాస్ విద్యార్థుల వేద పఠనం, చెక్కభజన,కోలాటం, భక్తుల భజనలతో అత్యంత కోలాహలంగా ,వైభవంగా,భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ ఊరేగింపులో సత్య సాయి సంస్థల జిల్లా ప్రతినిధులు, స్థానిక సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బేతనపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.